

## ఖమ్మం జిల్లాకు భారీగా ఎంపీ నిధులు

- ఎంపీ నామ
- ఖమ్మం, మధిర, పాలేరు నియోజకవర్గాలకు రూ. 2,10,60,000 మంజూరు
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు వెల్లడి

5 లో


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

మంగళవారం 20, ఫిబ్రవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# మారనున్న మధిర రూపురేఖలు



- మధిర అభివృద్దే నా కళ అన్న బట్టి విక్రమార్క
- నాడు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న వైనం..
- ఇప్పటికే మధిర నియోజకవర్గంలో గ్రామాల లింక్ రోడ్లకు 334 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన బట్టి
- మధిర సబ్ కోర్ట్ నిర్మాణానికి 24 కోట్లు రూపాయలు మంజూరు చేసిన భట్టి విక్రమార్క..
- అవకాశం ఉన్న మేరకు అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క..
- మధిర ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధిపై భట్టి విక్రమార్క దృష్టి
- హర్షం వ్యక్తం చేస్తున్న మధిర నియోజకవర్గ ప్రజలు

పల్లపోతు ప్రసాదరావు, కెరటం న్యూస్ మధిర

నాడు మాట ఇచ్చారు నేడు అమలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో మధిర నియోజకవర్గ ప్రజలకు మీరు నాకు వేసే ఓటును దుర్వినియోగం చేయనని ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని నాడు ఓ సంకల్పంతో మధిర ప్రజలకు మాట ఇచ్చి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మల్లు భట్టి విక్రమార్క గడిచిన రెండు నెలల్లోనే మధిర నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 350 కోట్లకు పైన నిధులు మంజూరు చేయటం గమనార్హం. ఇప్పటికే మధిర నియోజకవర్గంలో గ్రామాల లింకు రోడ్ల నిర్మాణానికి 334 కోట్లు మంజూరు చేసి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అదే క్రమంలో సోమవారం మధిర సబ్ కోర్ట్ నిర్మాణానికి 24 కోట్ల రూపాయలు మంజూరు మిగతా 2లో..



## కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

- ఆస్పత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి
- మెరుగైన సేవలందించి ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని కలిగించండి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

3 లో

## ఓటరు తుది జాబితా విడుదల

4 లో





## వామ్మో మధిర రైల్వే ఫ్లై ఓవర్

- బెంబేలెత్తుతున్న వాహనదారులు

2 లో

# మారనున్న మధిర రూపురేఖలు

(మొదటిపేజీ తరువాయి..)

చేస్తూ జీవో విడుదల చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. రాష్ట్రంలోనే మధిర ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని సంకల్పబలంతో డిప్యూటీ సీఎం ముందుకు వెళ్తున్నారని చెప్పాలి. అదేవిధంగా మధిర మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారుచేసి నిధుల మంజూరు కోసం ప్రభుత్వం దృష్టిలో పెట్టారు. రాగల రోజుల్లోనే మధిర మున్సిపాలిటీ తోపాటు రూరల్ గ్రామాల్లో ప్రజల సమస్యలు పై దృష్టి సారించి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసేదిశగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అడుగులు వేస్తున్నారు. శరవేగంగా మధిర రూప రేఖలు మారనున్నాయి అనే సంకేతాలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇస్తున్నారు. వర్తక వ్యాపార పరంగా విద్యాపరంగా ఆరోగ్యపరంగా అన్ని రకాలుగా అభివృద్ధి సాధించే దిశలో నిధులు మంజూరు చేయిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారికి మధిర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున అర్థద్వానాలు తెలియజేస్తున్నారు. జయహో భట్టి విక్రమార్క అంటూ కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు ఖమ్మంలో పార్లమెంటరీ స్థాయి మహిళా కాంగ్రెస్ సమీక్ష



**ఖమ్మం, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఉదయం 10:30 నిమిషాలకు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం మన డిసిసి ఆఫీసు(సంజీవరెడ్డి భవన్)లో జరుగు తుందనీ, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఇన్ చార్జ్ రావడం జరుగుతుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య సోమవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా కమిటీలు, అన్ని మండలాల, మండల కమిటీలు, గ్రామ కమిటీలు, మండల బూత్, బ్లాక్ డివిజన్ కమిటీలు, అందరూ కూడా సకాలంలో హాజరుకావాలని సౌజన్య కోరారు. సమీక్ష సమావేశానికి రావాల్సిన వారు కమిటీ లిస్టు మొత్తం కూడా తీసుకొని రావాలని సౌజన్య తెలిపారు.

# వామ్మో మధిర రైల్వే ఫ్లై ఓవర్

- **బెంబేలెత్తుతున్న వాహనదారులు**



**పల్లపోతు ప్రసాదరావు, మధిర ప్రతినిధి:** మధిర ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ప్రయాణించాలంటే జనం బెంబేలుత్తుతున్నారు. ద్విచక్ర,నాలుగు చక్రాల వాహనదారులు ఈ బ్రిడ్జిగుంట ప్రయాణం చేయాలంటే బిక్కుబిక్కుమంటున్నారు. అనునిత్యం మధిర రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీద అనేక రకమైన వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వీటిలో ఎక్కువగా టూ వీలర్స్ మరియు కార్ల మీద ప్రయాణం చేస్తుంటారు. ఆటో వాళ్ళు కూడా ఎక్కువగా ప్రయాణం చేస్తుంటారు. వీరితో పాటుగా నడిచి వెళ్లే పాదచారులు కూడా, పక్కన ఉన్న చిన్న దారిలో నడచుకుంటూ ప్రయాణం చేస్తుంటారు. ప్రయాణికులు తెల్లవారుజాము నుంచి రాత్రి 10 గంటల వరకు ఎక్కువగా ప్రయాణం చేస్తుంటారు. ఈ బ్రిడ్జి మీద ప్రయాణం చేయాలంటే, వాహనముల మీద కానీ, పక్కన ఉన్న చిన్న దారిలో కానీ ప్రయాణికులకు ఇబ్బంది కలిగించే రీతిలో, గుంటలు గొయ్యిలు ఉన్నవి. ఇక బ్రిడ్జి మీద స్లాబుల మధ్య ఉన్న రబ్బర్ ప్యాడ్స్ దెబ్బతిని చాలాకాలం అయింది. అవి దెబ్బతినటం వలన వాటి కింద ఉన్న గుంటలు ఇంకా ఎక్కువగా దెబ్బతిని ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీద సుమారు 23 చోట్ల రబ్బరు ప్యాడ్స్ ఉన్నాయి. వాటిలో ఎక్కువ భాగం రబ్బర్ ప్యాడ్స్ దెబ్బతిన్నాయి. దీనివలన వాహనాలు ఎగిరేస్తూ ఉండటం వల్ల శాకప్స్ దెబ్బతింటున్నాయి. వాహనదారులకు ఒళ్ళు కదిరి అసౌకర్యంగా ఉంటుంది. దయచేసి ఆర్అండ్ బి అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి దెబ్బతిన్న చోట మరమ్మత్తులు చేయగలరని, రబ్బర్ ప్యాడ్స్ పోయిన చోట రబ్బర్ పాడ్స్ వేయగలరని, సంబంధిత అధికారులకు ను కోరుకుంటున్నారు. ప్రజల ప్రయాణం సుఖవంతంగా ఉండాలంటే ఫ్లై ఓవర్ పై వెంటనే మరమత్తులు చేసి ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కలక్కుండా చూడాలని కోరుకుంటున్నారు.

# మల్లారంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నిధుల నుండి మల్లారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరైనాయి సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరం శెట్టికిషోర్ మధిర మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కరివేదదుర్గాభవాని శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నిడమనూరు వంశీ కర్నాటి రామారావు కరివేద రాంబాబు గ్రామ కాంగ్రెస్ నాయకులు కొంగర వెంకటేశ్వరరావు కొంగర పుల్లారావు మచ్చ రంగారావు కరివేద శ్రీకాంత్ మందడపు రామారావు చావా మురళి సంపసాలవెంకట్ నారాయణ వంగల పరశురాం కొంగర రమేష్ కొంగర వెంకటేశ్వరరావు గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొంగర రజిని కొంగర వెంకట్రామయ్య వీర్ సాహెబ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సై యన్.సంధ్యాను సత్కరించిన మధిర సేవాసమితి




**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** టౌన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన యన్. సంధ్య ను మధిర సేవా సమితి నిర్వాహకులు కమిటీ సభ్యులు టౌన్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై సంధ్య మాట్లాడుతూ మధిర సేవా సమితి వారు చేసే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి ఎటువంటి సమస్య అయినా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సేవ సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, మిరియాల కాశీ విశ్వేశ్వ రరావు, కోమటిడి శ్రీనివాస్ రావు, ముమ్వా రామకృష్ణ, చల్లా శ్రీనివాస్ రెడ్డి, వంగవీటి రాజశేఖర్, ఎస్ కే సైదా, వేముల నవీన్ కుమార్, బహటం వనజ తదితరులు పాల్గొన్నారు.

# మెడికో విద్యార్థినికి సెల్ ఫోన్‌ను అప్పగించిన సిఐ అంజలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఆటోలో మరిచిపోయిన మెడికో విద్యార్థిని సెల్ ఫోన్‌ను వెతికిపెట్టి....బాధితులకు అప్పగించిన కమాండ్ కంట్రోల్ సిఐ అంజలి. సోమవారం మమత కాలేజ్ కు ఆటోలో వెళ్తున్న విద్యార్థిని సాయిప్రియ మమత హాస్పిటల్ మెడికో హౌస్ సర్జన్ మమత హాస్పిటల్ వద్ద ఆటో దిగి వెళ్లిపోయారు. కొద్దిసేపటి తర్వాత ఫోన్ ఆటో మరచిపోయినట్లు గుర్తించి ఖమ్మం ఖానాపురం హావెలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితులు చేసిన ఖానాపురం హావేలి పోలీసుల సూచనలతో కమాండ్ కంట్రోల్ నుండి సీసీ కెమెరాలలో వారు ప్రయణించిన ఆటోను గుర్తించి.. ఆటో డ్రైవర్ గోపి నాయక్ సంప్రదించారు. అతడు ఆటోను తనిఖీ చేయగా, సీటుపై సైలెంట్ మోడ్ లో వున్న ఫోన్



కనిపించడంతో కమాండ్ కంట్రోల్ సిఐ అంజలి కి అందజేశారు. బాధితులని పిలిచి ఆటో డ్రైవర్ చేతుల మీదుగా మొబైల్ ఫోన్ బాధితులకు అప్పగించారు. కార్యక్రమంలో సీసీ టివి టెక్నీషన్ ప్రకాష్ గాంధీ పాల్గొన్నారు.

## వైరా నూతన ఎంవీఐగా బాధ్యతలు చేపట్టిన వరప్రసాద్



**వైరా ఫిబ్రవరి 19, కెరటం న్యూస్:** వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా ఏ. వరప్రసాద్ సోమవారం వైరా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన శంకర్ నాయక్ బదిలీపై ఆసిఫాబాద్ జిల్లాకు వెళ్లిన విషయం విధితమే. ఖమ్మంలో విధులు నిర్వహిస్తున్న వరప్రసాద్ ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. వాహనాలకు అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు.

## బిసీ కుల సంఘాల ఐక్య వేదక ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలో మూడవ పట్టణం నందు సోమవారం బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాటం నరసింహ యాదవ్ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు జ్వాల నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల వెంకట నరసయ్య ముదిరాజ్ పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈయన 1630లో ఫిబ్రవరి 19న మహారాష్ట్ర పూణే జిల్లాలో ఉన్న శివనీర్ కోటలో జిజియాబాయి , షాహాజీ దంపతులకు జన్మించాడని. 16వ ఏటనే కత్తి పట్టి మాస్టర్ స్ట్రాటజిస్ట్ గా ఎదిగిన ఛత్రపతి శివాజీ అనేక యుద్ధాలు చేసి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారు. మొఘలుల గుండెల్లో పేలిన శతకోటి శతఘ్నుల సింహం, హిందూ హృదయ సామ్రాట్, సనాతన ధర్మం నుదుటి తిలకం. పౌరుషానికి, ఆత్మాభిమానానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ భరతమాత ముద్దుబిడ్డ. హిందూ స్వరాజ్ స్థాపకుడు, భారతదేశపు గొప్ప యోధుడు మరియు ఉత్తమ వ్యూహకర్త . యావత్ భారతం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే వ్యక్తి ఛత్రపతి శివాజీ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకిత పాపారావు, రుద్రగాని మాధవరావు, బోడ నాగరాజు నాయక్, ఆర్.ఎం.పి డాక్టర్ నాగేశ్వరరావు పద్మశాలి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** హిందువుల ఆరాధ్య దైవం హిందూ కాషాయ వీరులకు స్ఫూర్తి 16 సంవత్సరాల వయసులోనే కోటను జయించిన వీరుడు , దాదాపుగా 300 పైచిలుకు యుద్దాలను జయించిన మరాఠా ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో చింతకాని మండల బిజెపి యువమోర్చ అధ్యక్షుడు కొండా గోపి చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొండా గోపి మాట్లాడుతూ నేటి యువత చత్రపతి శివాజీ లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చ ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి, జొన్నలగడ్డ రామారావు, దేశబోయిన శీను, గండు శివరామకృష్ణ ,గుమ్మడి నవీన్, ఆనంద్ శివ, గోపి, మహేష్, తదితర యువకులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం ప్రతినిధి, కెరటం న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రిని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను, డియాలసిస్ సెంటర్ను సందర్శించి రోగులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అపరిశుభ్రన్గా వున్న పరిసరాలు, బాత్రూములు, మరుగుదొడ్ల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వార్డుల్లో, ఆస్పత్రి ఆవరణలో విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు రోగుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమిదివందల మందికి పైగా ఇన్ పేషెంట్లుగా ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్నారని వీరికి సరైన సౌకర్యాలు అందించడంలో నిర్లక్ష్యం వహించడం



సరికాదన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలే ప్రభుత్వ వైద్యశాలలను సందర్శింస్తారని ఇలాంటివారికి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని కలిగించాల్సిన భాద్యత వైద్య శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బందిపై ఉందన్నారు. ఏజెన్సీ మండలాలకు, గ్రామాలకు కేంద్రమైన జిల్లా ఆస్పత్రిలో సరైన వైద్యసేవలు అందడంలేదని ఆరోపణలు వస్తున్నాయని, దీన్ని సరిచేసుకో వాల్సిన భాద్యత జిల్లా వైద్య శాఖపై ఉందన్నారు. అంబులెన్సు సౌకర్యంతో పాటు మరో ఐదు డయాలసిస్ యంత్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఈ అంశంపై వైద్యశాఖ మంత్రిని, రాష్ట్ర స్థాయి అధికారులను సంప్రదించి వాటి ఏర్పటికోసం కృషి చేస్తానని అన్నారు. కొద్ది రోజుల్లో మరోసారి ఆస్పత్రిని సందర్శిస్తానని, అప్పటిలోగా లోటుపాట్లు సరిచేయాలని, లేనిపక్షంలో తగు చర్యకు సిఫార్సు చేయాల్సివస్తుంది హెచ్చరించారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రసూతి సూపరింటెండెంట్ లక్ష్మణ్ రావు, డిసిహెచ్ ఎస్ రవిబాబు, డిఎం అండ్ హెచ్ ఓ శిరీష, ఆర్ఎంవో పుష్పలత, స్థానికులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, గడ్డం ప్రభాకర్, యు హరీష్, సత్యనారాయణ, ఖయూమ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల హాస్టల్ విద్యార్థినుల మరణాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి






**నల్గొండ జిల్లా ప్రతినిధి, కెరటం న్యూస్:**గత 20 రోజులలోనే భువనగిరి యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో వరసగా 4 విద్యార్థులు మరణించటం చాలా బాధాకరం. విద్యార్థినిల మరణాలపై రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్పందించకపోవడం విచార కరం, విద్యార్థిని మరణాలపై సిట్టింగ్ జడ్జి గారితో విచారణ జరిపించాలని ప్రముఖ న్యాయవాది, మాలమహానాడు తెలంగాణ రాష్ట్రకమిటీ అధ్యక్షులు తళ్లమల్ల హసేన్, కేవీపీఎస్ సూర్యా పేట ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎంఆర్ పీఎస్ రాష్ట్ర నాయకులు బోడ శ్రీరాములు అన్నారు. మరణించిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు ఇవ్వాలి, ప్రభుత్వ ఉద్యోగం, ఇవ్వాలి, ప్రతి హాస్టల్ లోవిద్యార్థులకు సైక్రాటిక్ డాక్టర్ గారితో కౌసలింగ్ నిర్వహించాలి, జిల్లా కలెక్టర్ హాస్టల్స్ సందర్శించి సమస్యలు తెలుసు కోవాలి. ప్రతి హాస్టల్లో నెలలో ఒక రోజు లీగల్ ఎయిడ్ న్యాయ సేవ సంస్థ న్యాయమూర్తులచే న్యాయ విజ్ఞాన సెమినార్ నిర్వహించాలి, దోసులను కఠినంగా శిక్షించాలి అని సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం లో సామజిక ప్రజా సంఘాలతో ధర్నా చేసి జిల్లా కలెక్టర్ వెంకట రావు గారికి వినతి పత్రం ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బోయిల అఖిల్, లంబాడి హక్కుల జిల్లా అధ్యక్షులు నాగేందర్ నాయక్, ఎంఆర్ పీఎస్ ఉద్యోగుల సంఘము నాయకులు వల్లపట్ల దయానంద్, మాల న్యాయ వాదుల సంఘము జిల్లా అధ్యక్షులు ఏడిండ్ల అశోక్ బీఎస్పీ పార్టీ నాయకులు మామిడి స్టాలిన్ వెంపటి నాగమణి సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు అనుములపురి రామకృష్ణ, మల్లేష్, ఏడ్ల కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో నడిపేందుకు ప్రజలు సహకరించాలి

- **తల్లాడ ఎంపీడీవో చంద్రమౌళి**



**తల్లాడ ఫిబ్రవరి 19, కెరటం న్యూస్:** తల్లాడ మండలాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ప్రజలు సహకరించాలని ఎంపీడీవో తల్లాడ ఎంపీడీవో మిట్టకూల చంద్రమౌళి అన్నా రు. సోమవారం ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడు తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నుండి ఇక్కడకు వచ్చానని తెలిపారు. తల్లాడ మండల నాయకులు, ప్రజల సహకారంతో మండలాన్ని ప్రభుత్వపరంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోకు పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## రెయిన్బో హాస్పిటల్ ముందు సిబ్బంది ధర్నా

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** రెయిన్బో హాస్పిటల్ యాజమాన్యం సిబ్బందికి జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న యాజమాన్య%శీ%పై ధర్నాకు దిగిన ఘటన ఇది... రెయిన్బో హాస్పిటల్ యాజమాన్యం సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడం వల్ల ధర్నా చేస్తున్నారు. గత నెల నుంచి జీతాలు ఇవ్వట్లేదు అంటున్న అక్కడ పనిచేసే సిబ్బంది యాజమాన్యాన్ని డబ్బులు అడిగితే ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తామన్నారు కానీ ఇంతవరకు ఇవ్వటం లేదు దీనిపై తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్న సిబ్బంది ఈ ధర్నా కార్యక్రమంలో మేకల రాజా, ప్రకాష్, రాణి, బాలస్వామి, సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఓటరు తుది జాబితా విడుదల



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా తుది ఓటరు జాబితారూపొందించి విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్.డి.ఓ.లు, తహశిల్దార్లతో ఓటరు జాబితా, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, స్వీప్ ఓటింగ్ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా ఫారం 6, 7, 8 ల ద్వారా అందిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి, సమగ్ర విచారణ జరిపి, పరిష్కరించి ఆన్లైన్లో వివరాలు నమోదు చేసి తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి వారం సమావేశాలు నిర్వహించి వారి సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని, మృతి చెందిన వారి వివరాలు జాబితాను తొలగించేం దుకు నోటీసులు జారీ చేసి విచారణ అనంతరం తొలగించడం జరిగిందని, 18 సంవత్సరముల వయస్సు కలిగిన నూతన ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించి పూర్తిగా పరిశీలించి జాబితాలో నమోదుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, సర్వీస్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఓటరు టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ఓటరు నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకొని 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ జాబితా రూపొందించడం జరిగిందని, శాసనసభ సెగ్మెంట్ల వారిగా నూతనంగా నమోదు అయిన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధృవీకరించుకోవాలని తెలిపారు. ఎన్నికల సంబంధిత అంశాలపై స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాటాడుతూ ఎస్.ఎస్.ఆర్-2024లో భాగంగా నూతన ఓటరు నమోదు, పేరు, చిరునామా మార్పులు, మరణించిన వారి వివరాలు తొలగింపుపై భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి చర్యలు తీసుకొని సమగ్రమైన జాబితా రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్నాయక్, ఖమ్మం, కల్లూరు ఆర్డిఓలు జి.గణేష్, అశోకచక్రవర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు కె.శ్రీరామ్, మదన్గోపాల్, కలెక్టరేట్ ఏ.ఓ అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాంబాబు, ఖమ్మం అర్బన్ తహశిల్దార్లు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# డిపియల్ 2 క్రికెట్ టోర్నమెంట్ విజేతగా దుమ్ముగూడెం









**కెరటం న్యూస్ ఫిబ్రవరి 19 దుమ్ముగూడెం** : దుమ్ముగూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా దుమ్ముగూడెం టీమ్ నిలిచింది గత 20 రోజులుగా దుమ్ముగూడెం మండలం ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మైదానంలో డి పి యల్ 2 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా లీగ్ దశలో 60 టీమ్స్ పాలోగొన్నాయి ఈ దశలో దుమ్ముగూడెం , వాజేడు మండలం కి చెందిన కొంగాల టీమ్స్ పైనల్ కి చేరుకున్నాయి సోమవారం హెూరా హెూరీగా జరిగిన పైనల్ మ్యాచ్ లో దుమ్ముగూడెం జట్టు క్రీడాకారులు బ్యాటింగ్ విభాగంలో బౌలింగ్ విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు ముందుగా బ్యాటింగ్ చేసిన దుమ్ముగూడెం జట్టు 15 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 140 రన్స్ చేయగా అనంతరం బ్యాటింగ్ కి దిగిన కొంగాల జట్టు 50 పరుగులకే ఆల్ అవుట్ అవ్వగా దుమ్ముగూడెం జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా జరిగిన బహుమతీ ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు విన్నర్ గా నిలిచిన దుమ్ముగూడెం టీం కెప్టెన్ కుంజ రఘు (ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు మొదటి బహుమతి దాత ) సీల్డు 40 వేల రూపాయల నగదు బహుమతి అందుకోగా రన్నర్ గా నిలిచిన కొంగాల జట్టు కెప్టెన్ నగేష్ ( టోర్నమెంట్ మేనేజ్మెంట్ రెండో బహుమతి ) షీల్డు 20000 రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు మేన్ ఆప్ ద మ్యాచ్ అవార్డుని ప్రవీణ్ , బెస్ట్ బ్యాట్స్మన్ గా కోంగాల టీం సభ్యులు నగేష్ అవార్డుని తీసుకోగా బెస్ట్ బౌలర్ గా సమ్ములు మ్యాన్ ఆఫ్ ద సిరీస్ హేమంతు బెస్ట్ వ్యాలీబుల్ ప్లేయర్ సుమన్ మధులు సంయుక్తంగా బహుమతులను అందుకున్నారు క్రీడాకారులకు క్రీడా దుస్తులను బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ క్రీడాకారులు అందజేశారు అనంతరం డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఎందరో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని వారు జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు క్రీడాకారులకు మండల స్థాయిలో కూడా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే క్రీడలలో మెలుకులు నేర్చుకుని ఉన్నత స్థాయి క్రీడలలో పాల్గొనేందుకు అవకాశం కలుగుతుందని అందుకోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు యువత చెడు మార్గాలకు ఆకర్షితులు కాకుండా క్రీడల పట్ల ఇష్టాన్ని పెంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మి జడ్పిటిసి తెల్లం సీతమ్మ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్ని సత్యనారాయణ మూర్తి ( సత్యాలు) పార్టీ మండల కార్యదర్శి కనితి రాముడు ఎంపీటీసీలు మడకం రామారావు తునికి సీత దిశా కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వరరావు ఎం డి జాని పాషా (శివాజీ) టోర్నమెంట్ నిర్వాహక కమిటీ సభ్యులు కల్లూరి సుమన్ కుంజా రఘు తెల్లం హరికృష్ణ రాము గోసుల వెంకటేశ్వరరావు హేమంత్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఫలించిన బెజవాడ రవి పోరాటం



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** శివరాత్రి ఉత్సవాలలో జాయింట్ వీల్ రేట్లను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఈవోకి వినతి పత్రం అందజేసిన బెజవాడ రవి పోరాటం ఫలించిందని స్థానికులు అంటున్నారు. వెంటనే స్పందించిన ఈవో పిల్లలకు 50 రూపాయలు, పెద్దలకు 75రూపాయలు ఛార్జ్ తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ప్రజల పక్షాన నిలిచి జాయింట్ వీల్ ఛార్జ్ రేట్లు తగ్గే విధంగా కృషి చేసినబెజవాడ రవికి, రేట్లు నియంత్రణకు సహకరించిన ఆలయ ఈవో కు ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## హరి కరణ్ మృతికి జడ్పీ చైర్మన్ నివాళులు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ హరికిరణ్ అనారోగ్యంతో మరణించడంతో వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, బిఆర్యస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క చొరవతో ఎన్ఆర్ ఈ జి ఎస్ నిధులు తో రూ. 7లక్షలు రూపాయలు బడ్జెట్ నిధులుతో జగన్నాథపురం గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, ఎంపీవో రవీంద్ర ప్రసాద్, జగన్నాథపురం స్పెషల్ ఆఫీసర్ సంపత్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, తిరుపతి అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఆలువూరి వెంకటేశ్వర్లు, గ్రామ సెక్రెటరీ వినోద్, తోటకూరి అప్పారావు, తోటకూరి గోవిందరావు,తాళ్లూరి వెంకయ్య, మండేపూడి కిషన్ రావు, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి గంటెల కిరణ్, ముల్లంగి కోటయ్య, కాశీమల లక్ష్మణ్, పొదిల నాగేశ్వరరావు, కొత్తపెల్లి రామకోటి గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ గా దొండపాటికి సత్కారం





**ఖమ్మం వ్యవసాయం, కెరటం న్యూస్:** నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం హైదరాబాదులో రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ అధ్యక్షులు కొండూరు రవీందర్ రావు, మేనేజింగ్ డైరెక్టర్ నేతి మురలీధర్ రావు, దొండపాటి వెంకటేశ్వరరావు గారిని శాలువాతో మరియు పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు. తదుపరి రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్, హైదరాబాద్ లో జరిగిన క్రెడిట్ పాలసీ సబ్ కమిటీ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు వారితో కలిసి పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాకు భారీగా ఎంపీ నిధులు : ఎంపీ నామ



**ఖమ్మం, ఫిబ్రవరి 19 :** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని స్థానిక పార్టీ ప్రజా ప్రతినిధులు, రైతులు, బడు గు బలహీన వర్గాలు, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తాజాగా ఆయా ప్రాంతాల అభివృద్ధికి పెద్ద ఎత్తున ఎంపీ నిధులు మంజూరు చేశామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీసీ రోడ్లు, కల్వర్టులు, స్కూళ్లు, అంగన్వాడీ, హెల్త్ సబ్ సెంటర్ల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎంపీ నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం, మధిర, పాలేరు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, కల్వర్టుల నిర్మాణం కోసం తాజాగా రూ 2 కోట్ల10 లక్షల 60 వేల ఎంపీ నిధులు విడుదల చేశామనినామ నాగేశ్వరరావు వెల్లడించారు. రఘునాథపాలెం మండలం మల్లేపల్లి, బాద్యా తండా, హర్యాతండా, మధిర మండలం కృష్ణాపురం, నాగవరప్పాడు, ఇల్లూరు, ముదిగొండ మండలం పెద్దమండవ, ఖానాపురం, వల్లభి, గోఖినే పల్లి, ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం, అయ్యవారిగూడెం, ఇనగాలి, జమలాపు రం, కొత్తపాలెం, నర్సింహా పురం, భీమవరం, బోనకల్లు మండలం గోవిం దాపురం, రావినూతల, నారాయణ పురం, పెద్దబీరవల్లి, చింతకాని, మండ లం ఆనంతసాగర్, పాతర్లపాడు, బొ ప్పారం, నాగులవంచ, నాగిలిగొండ, నేలకొండపల్లి మండలం సదాశివ పురం, తిరుమలాయ పాలెం మండల ం జల్లెపల్లి, ఎర్రగడ్డ, భద్రాద్రి కొత్తగూడెం బాబు క్యాంప్ , జూలూరుపాడు మండలం పాపకొల్లు ( కొత్తూరు ) గ్రామాల్లో మంజూరైన ఎంపీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ పనులకు త్వరలో శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభిస్తామని , ఖమ్మం పార్లమెంట్ నియోజ కాభివృద్ధికి పెద్ద ఎత్తున ఎంపీ నిధులు ఖర్చు చేస్తున్నట్లు ఎంపీ నామ చెప్పారు. ప్రజా శ్రేయస్సే నా లక్ష్యం...గ్రామాల పురోభివృద్ధి కి భారీగా ఎంపీ నిధులు ఖర్చు చేసినట్లు ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఆన్లైన్ అకాడమీని ఆవిష్కరించిన గార్ల ఎస్సై ఎన్ జీనత్ కుమార్



**కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి:** సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సీనియర్ ఫ్యాకల్టీ భూక్యా వల్లి నాయక్ రెండు తెలుగు రాష్ట్రాలలో గల పేద విద్యార్థుల కొరకు ఉచితంగా సేవాలాల్ ఆన్లైన్ అకాడమీ అనే యాప్ ద్వారా గ్రూప్ 1, 2,3,4, ఎస్ ఐ/పీసీ ఆర్ఆర్బీకి సంబంధించిన ప్రతి సబ్జెక్ట్ టాపిక్ యొక్క టీచింగ్ వీడియోస్ ఈ యాప్లో రెండు సంవత్సరాలు ఉచితంగా అందుబాటు లో ఉంచారు. ఈ యొక్క కార్యక్రమాన్ని తన స్వగ్రామమైన గార్ల మండలంలో గార్ల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జీనత్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎస్సై జీనత్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ముందుగా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న పేద విద్యార్థులకు ఇలాంటి సదుపా యం కల్పించినందుకు వల్లి నాయక్ కు ధన్యవాదాలు తెలుపుతూ ఈ యొక్క యాప్ ని ప్రతి ఒక్కరూ గూగుల్ ప్లే లోకి వెళ్లి డౌన్లోడ్ చేసుకుని అందరూ ఉపయోగించు కోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల మాజీ ఎంపీపీ ప్రస్తుత ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మాలోత్ వెంకట్ లాల్, మర్రిగూడెం మాజీ ఉప సర్పంచ్ మల్లి బాబు, మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ యాకుబ్ పాషా, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య రామ్ సింగ్ నాయక్, మండల నాయకులు అజ్మీర కిషోర్ నాయక్, మరియు మర్రిగూడెం యూత్ గూగులోత్ ప్రశాంత్, భూక్య మధు నాయక్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో సీఆర్పీఎఫ్ ముందుంటుంది

- **సిఆర్పిఎఫ్ కమాండెంట్ రితేష్ ఠాకూర్**

95



**కెరటం న్యూస్ ఫిబ్రవరి 19 దుమ్ముగూడెం:** ఆదివాసి గ్రామాల లో మారుమూల గ్రామాలలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ఇబ్బందులలో ఉన్న ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో సిఆర్పి ఎఫ్ ఎప్పుడు ముందుంటుందని సిఆర్పిఎఫ్ కమాండెంట్ ఠాకూర్ అన్నారు సిఆర్పిఎఫ్ 141 దుమ్ముగూడెం బెటాలియన్ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం ప్రభుత్వ బాలికల గిరిజన ఆశ్రమ హైస్కూల్లో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం సోమవారం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రితేష్ ఠాకూర్ ప్రథమ విజేతగా నిలిచిన మంగ వాయి బాడవ బాలికల ఆశ్రమ పాఠశాల బాలికలకు ద్వితీయ విజేతగా నిలిచిన లక్ష్మీనగరం ఆశ్రమ హై స్కూల్ బాలికలకు షీల్డ్ లను ప్రశంసా పత్రాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో అనేక ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని మావోయిస్టు ప్రభావిత గ్రామాలలో కూడా ప్రజలను చైతన్య పరుస్తూ వారికి అన్ని విధాల అండగా నిలుస్తున్నామని అన్నారు విద్యార్థినిలు చదువుల్లోనూ క్రీడల్లోని రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యను అభ్యసించిన విద్యాలయాలకు గురువులకు తల్లిదండ్రులకు పుట్టి పెరిగిన ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సెకండ్ ఇన్ కమాండెంట్ కమల్ వీర్ యాదవ్ సి ప్రీత అసిస్టెంట్ కమాండెంట్ రేవతి అర్జున్ లక్ష్మీనగరం ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలు దనసరి నాగమణి దుమ్ముగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ ఎస్ ఐ గణేష్ లు పాల్గొన్నారు.

# ఆదివాసి చరిత్రను అంతం చేయాలని చూసే ఆదివాసి ద్రోహులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **చర్ల ఏకలవ్య మోడల్ పాఠశాలలో సేవాలాల్ జయంతిని జరిపిన ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి**
- **ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్**



**కెరటం న్యూస్ ఫిబ్రవరి 19 దుమ్ముగూడెం:** చర్ల ఏకలవ్య మోడల్ పాఠశాలలో ఎటువంటి అనుమతులు లేకుండా సేవాలాల్ జయంతిని జరిపిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని ఆదివాసి చరిత్రను చేయాలని ప్రయత్నించే ఆదివాసి ద్రోహులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ అధికారులను డిమాండ్ చేసింది భద్రాచలం డివిజన్ శాఖ అత్యవసర సమావేశం మండలం అచ్చుతాపురం గ్రామంలో సోమవారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లు దొర పాల్గొని మాట్లాడుతూ సేవలల్ జయంతిని ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏకలవ్య మోడల్ స్కూల్ చర్ల లో అధికారికంగా నిర్వహించినట్లు పత్రిక ప్రకటన ద్వారా బయట సమాజానికి తెలిసిన విషయం పై విచారణ చేసి వారిని సస్పెండ్ చేయాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ఏజెన్సీ గురుకుల పాఠశాల, ఏకలవ్య మోడల్ స్కూల్ లో అధికారికంగా జయంతిని నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయని. వాటిపైన విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అన్ని వర్గాలకు సంబంధించిన విద్యార్థులు విద్య అభ్యసిస్తున్న ఈ గురుకుల పాఠశాలలో మతాలకు అడ్డగా మారడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గురుకుల ఆర్ సి ఓ లుగా ఎవరు ఉంటే వారి మతాలను అమాయక ఆదివాసి విద్యార్థులపై రుద్దడం ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయం విచ్ఛిన్నం చేయడమే అని ఆయన ఆరోపించారు గతంలో గురుకులాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం దానిపై స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఐటీడీఏ అధికారులు దీనినే అదునుగా చేసుకొని గురుకుల పాఠశాలలో విచ్చలవిడిగా మతాలను ప్రోత్సహిస్తూ ఆదివాసి విద్యార్థుల పై విషం చిమ్ముతు%శీ%టే దీనిపై ఐటీడీఏ అధికారులు చూసి చూడనట్టు వ్యవరించడంతో ఈరోజు గురుకుల పాఠశాలలు మదర్ శాలాలు గా ఏర్పడుతున్నాయను దీనికి ఐ టి డి ఏ పి ఓ పూర్తి బాధ్యత వహించాలని అన్నారు ఐటిడిఏ పరిధిలో నడుస్తున్న విద్యాలయాలలో వేరే రాష్ట్రానికి చెందినటువంటి సేవాలాల్ జయంతిని తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన గురుకులాల్లో నిర్వహించి ఆదివాసి ఉద్యమ వీరులను, ఆదివాసి చరిత్రను ఆదివాసీ విద్యార్థులకు తెలియకుండా ఆదివాసీల చరిత్రను అంతం చేయడమే నని అన్నారు ఆదివాసి ద్రోహుల పై . వారికి సపోర్టుగా ఉన్న కొంతమంది అధికారుల పై చర్యలు తీసుకోవాలనీ అన్నారు సేవాలాల్ జయంతి గురుకులాల్లో చేసినటువంటి ఈఅధికారులు సమ్మక్క సారాలమ్మ జాతర పూజా కార్యక్రమం చేయగలరా కొమరం భీం జయంతిని ప్రపంచ ఆదివాసి దినోత్సవం చేయగలరా అని ప్రశ్నించారు వీటిని చేయలేని అధికారులు లంబాడీ సంస్కృతి సాంప్రదాయాలను ఆదివాసి విద్యార్థుల మనసుల్లోకి బలవంతంగా నింపాలనుకోవడం సిగ్గుపడాల్సిన విషయం అని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ ఆదివాసి నాయకులు పినోడి మారయ్య కనితి రామకృష్ణ నరిసింహా రాజు టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులకు ప్రధాన్యత నిచ్చి పరిష్కారించండి

## జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:** "గ్రీవెన్స్ డే" దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం "గ్రీవెన్స్ డే" ను పురస్కరించుకొని నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలిస్తూ, ఆయా శాఖాధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు. ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం రెవెన్యూ పరిధిలో సర్వేనెం. 402/35/1/1,లో 33 కుంటలు మిస్సింగ్ సర్వేనెంబరుకు సంబంధించి, తిరుమలాయపాలెం మండలంకు చెందిన మిట్టకోల భద్రయ్య తనకు హస్నాబాద్ రెవెన్యూ పరిధిలో సర్వేనెం. 116/ఈ ఎకరం 20 కుంటలు పట్టాల్యాండ్ నుండి అసైన్డ్ ల్యాండ్‌గా నమోదు కాబడినదని సమర్పించిన దరఖాస్తును, తిరుమలాయ పాలెం మండలం బీరోలుకు చెందిన మన్నెపల్లి అశోక్ తనకు బీరోలు రెవెన్యూ పరిధిలో సర్వేనెం. 131/ఎ2, 135/ఎ1/2లో గల భూమిని నిషేధిత జాబితాలో నమోదు కావడం జరిగినదని సమర్పించిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపారు. వేంసూరు మండలం మర్లపాడుకు చెందిన గత్తం మౌనిక, దారా కృష్ణవేణి, కట్టా రాజకుమారి, దారా నాగకన్య మర్లపాడు గ్రామం, అంబేద్కర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ సరిగాలేదని, ఎలాంటి పోషకాహారం అందించడం లేదని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. మధిర మండలంకు చెందిన యలగందుల గోపిచంద్ తనకు బ్రెయిన్ ట్యూమర్ వల్ల కండ్లు కనిపించడం లేదని తనకు 30 శాతం సదరన్ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగినదని, తనకు ఎటువంటి పింఛను రావడం లేదని తన కండ్లను పరిశీలించి సదరన్ సర్టిఫికేట్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృది అధికారికి సూచించారు. ఖమ్మం



నగరం కొత్తగూడెంకు చెందిన వరికుప్పల కృష్ణవేణి తమకు ఖాళీ స్థలం ఉన్నదని, ఆర్థిక స్తోమత లేక ఇంటి నిర్మాణం చేయలేకపోయామని, ఇంటి నిర్మాణం కొరకు మహాలక్ష్మి పథకం క్రింద ఆర్థిక సహాయం అందించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన నిమిత్తం ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్‌కు సూచించారు. వేంసూరు మండలం మర్లపాడు గ్రామంకు చెందిన పిల్లి భాస్కర్ తనకు పట్టా నెం. 198, సర్వేనెం. 1856/73లో ఒక ఎకరం మెరక భూమి కలదని, అట్టి భూమి పహాణీ కోసం దరఖాస్తు చేయగా తమ నాయనమ్మ పిల్లి శాంతమ్మ పేరుమీద వచ్చినదని, తమ పేరున మార్చి పాస్ బుక్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారు ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామంకు చెందిన దొడ్డ శ్రీనివాసరెడ్డి తనకు జూపెడ గ్రామంలో సర్వేనెం. 162లో 3 ఎకరముల భూమి కలదని, అట్టి భూమినుండి దారి ఇవ్వడంతో విభేదాలు తలెత్తడం జరుగుచున్నదని అట్టి భూమిని సర్వే చేసి డొంక మార్గం చూపించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడిని ఆదేశించారు. "గ్రీవెన్స్ డే"లో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఆటోమోటివ్ కార్ ఆక్ససిరీస్ ప్రారంభించిన మంత్రి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మంలో ఆటోమోటివ్ కార్ ఆక్ససిరీస్ ఖమ్మం నూతన షోరూమ్‌ను రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ & సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్ స్పేర్ పార్ట్స్ ఆండ్ ఆక్స సిరీస్ రంగంలో మెట్రోపా లిటన్ నగరాలకు ఏమాత్రం తీసిపోకుండా ఖమ్మం నగరం వర్తక , వాణిజ్య వ్యాపార రంగాలలో మరింత విస్తరించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.. ఖమ్మం యువకులు ఈ రంగంలో తమ ప్రావిణ్యతను మరియు అనుభవాన్ని జతకలిపి వినియోగదారులకు నాణ్యమైన సేవలను మన్నికైన వస్తువులను అందించి వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే తమ వ్యాపారాలు లాభసాటిగా ఆప్యాయతతో కొనసాగుతాయని మంత్రి పొంగులేటి అన్నారు. సంస్థ యజమానులు జావీద్, ఇమ్రాన్ ఇద్దరు కలిసి సంస్థను ఏర్పాటు చేసుకుని ఆటోమోటివ్ కార్ ఆక్సిసిరీస్ నూతన షోరూమ్ సేవలను మరిన్ని బ్రాంచులుగా విస్తరించే విధంగా కృషి చేయాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జావీద్, ఇమ్రాన్‌లు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఎంపీ వద్దిరాజును సత్కరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**వరంగల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర–విజయలక్ష్మీ దంపతులను శాలువాతో సత్కరించారు. ఎర్రబెల్లి సోమవారం మధ్యాహ్నం తన సన్నిహితులు రవీందర్‌రెడ్డితో కలిసి బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసానికి విచ్చేసి వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, సంఘం ప్రముఖులు ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, సన్నిహిత మిత్రులు ఉప్పల వెంకటరమణ, ఎద్మ సమ్మిరెడ్డి, సదా విజయ్ కుమార్,సినీ నటులు విజయ్ శంకర్, సాయి కిశోర్, పాల్వంచకు చెందిన ఐ.రవికుమార్, బోడేపూడి మురళి, వేములవాడకు చెందిన వంశీకృష్ణ, కార్తీక్ తదితరులు ఎంపీ రవిచంద్రకు శుభాకాంక్షలు చెప్పారు.

# ప్రజాపాలనను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి: కలెక్టర్ వీపీ గౌతమ్



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:** ప్రజాపాలన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వెనువెంటనే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందింరలో శాఖల వారీగా అందిన దరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ శాఖలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్ ఉన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. హైద్రాబాద్ ప్రజాభవన్‌లో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లాకు చెందిన అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై సత్వర చర్యలు చేపట్టి తీసుకున్న చర్యలు తెలియజేయాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో ప్రతేక శ్రద్ధ కనబర్చాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డిఓ గణేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రోగులను ఆదరించాలి



**ఖమ్మం, ఫిబ్రవరి 19, కెరటం న్యూస్:** ఎయిడ్స్ తో జీవిస్తున్న వారి పట్ల వివక్ష చూపకుండా ఆదరించాలని లింక్ వర్కర్ స్కీం డిఆర్పి శివ కోరారు. సోమవారం వై ఆర్ జి కేర్ , లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో (అప్సా) నెట్ వర్క్ ఆఫీసుల్లో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. వై ఆర్ జి కేర్, లింక్ వర్కర్ స్కీం సంయుక్తంగా జిల్లాలో ఎయిడ్స్ నిర్మూలనకు పనిచేస్తుందని, దానితో బాగంగా హెచ్‌ఐవి తో జీవిస్తున్న వారు ప్రతి నెల ఏ ఆర్ టి మందులు వాడి వారి జీవితకాలంనూ పొడిగించుకోవచ్చని ఆయన అన్నారు. ఒకరి నుండి నుండి మరోకరి కి ఈ వ్యాధి సోకకుండా ఉండాలని, వారి పట్ల ఆదరణ చూపుతూ వారికి ఉపాది అవకాశాలు కల్పించేలా స్వంచ్చంద సంస్థలు, ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. ఆప్సా నెట్ మార్క ప్రెసిడెంట్ శంకర్ మాట్లాడుతూ ఎయిడ్స్ సోకిన వారి పట్ల సమాజంలో చాలా చిన్న చూపు ,వివక్ష చూపిస్తున్నారని,అందు వలన, ప్రమత్వం అందించే సేవలను సక్రమంగా వినియోగించుకోలేక పోతునారని , కనుక సమాజం లో అందరూ సమానం అని ప్రభుత్వం హెచ్ ఐ వి-2017 చట్టం ప్రకారం ఏవర్తిన ట్రీట్ మెంట్ విషయం లో గానీ మరే ఏరకంగాను వివక్ష చూపరాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వీరాకుమార్, లింకు వర్కర్లు ఆవుల నాగరాణి ,ఉపేందర్, మహేష్, వీరభద్రం, ఆప్సా నెట్ వర్క్ సిబ్బంది జ్యోతి, కుమారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.